TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 312 | శనివారం 01 - 02 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6 /-

# జలాలపై రాజకీయాలు ఆపండి

## ఎమ్మెల్సీ కవిత

**జనం వెలుగు, ఆర్మూర్:–** నీళ్ళ విషయంలో కాంగ్రెసు ప్రభుత్వం నీచరా జకీయాలు చేస్తొందని నీళ్ళ రాజకీయాలను ఆపాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హితబోధ చేశారు. తెలంగాణ జలవనరులు ప్రాజెక్టులపై "నీళ్ళు-నిజాలు" అనే అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె ప్రసంగించారు. కేసిఆర్ పై అక్కసుతో సిఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేయడమే కాకుండా ఆయకట్టు రైతాంగానికి సాగునీటిని విడుదల చేయకుండా పొలాలను సిఎం ఎండ బెడుతున్నాడని ఆమె ఆరోపించారు. రాజకీయాలకతీతంగా రాష్ట్ర ప్రయోజనాలను కాంగ్రెసు ప్రభుత్వం కాపాడాలని, రాజనీతిజ్ఞతను ప్రద ర్శించాలని ఆమె తెలిపారు. ఆంధ్ర కేడర్ లో పనిచేసిన ఆదిత్య నాథ్ దాసును ఇరిగేషన్ సలహాదారు పదవి నుండి తొలగించాలని అలాగే కృష్ణ ట్రైబ్యునల్ లో రాష్ట్రం తరపున బలమైన వాదనలను వినిపించాలని ఆమె డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏండ్లలో కేవలం 50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసిఆర్ అవిశ్రాంతంగా పని చేయడం వలన పదేళ్ళలో సుమారు కోటి ఎకరాలకు పైగా సాగునీరు




అందించడం జరిగిందని ఆమె అన్నారు. కాలంతో పోటీ పడి ప్రపంచంలోనే అత్యద్భుతంగా కాళేశ్వరం ప్రాజెక్టును కేసిఆర్ నిర్మించాడని మొత్తం కోటి 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టులను పూర్తి చేయడం జరిగిందని ఆమె చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి రాష్ట్రంలో 68 లక్షల టన్నుల వరి పంట పండితే 2022-23 నాటికి ఒక కోటి 68 లక్షల టన్నుల ధాన్యం పండిందని, దేశంలో వరి పంట పండించే రాష్ట్రాలలో తెలంగాణ మొదటి స్థానానికి ఎదిగిందని ఆమె స్పష్టం చేశారు. వైఎస్ఆర్ పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ద్వారా మన జలాలను రాయలసీమకు తరలించారని, అదే ఒరవడిని జగన్, చంద్రబాబులు కొనసాగించారని ఆమె దుయ్యబట్టారు. అందులో బాగంగానే రాయల సీమ, పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులను ఏపి ప్రభుత్వం చేపడుతున్నాయని ఇన్నాళ్ళు కాంగ్రెసు, టిడిపిలే తెలంగాణాకు అన్యాయం చేశాయనుకుంటే ఇప్పుడేమో వాటికి బిజెపి తోడయ్యిందని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజి కార్పోరేషన్ చైర్మన్ ప్రకాష్, సాగునీటి శాఖ మాజి ఓఎస్డీ విశ్రాంత ఇంజనీర్ శ్రీధర్ రావు దేశ్ పాండే, బిఆర్ఎస్ నాయకుడు పల్లె రవికుమార్ గౌడ్, రిటైర్డ్ సిఇ ఖగేందర్, తెలంగాణ రిటైర్డ్ ఇంజినీర్ పోరం మాజి అధ్యక్షుడు దామోదర రెడ్డి, తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి

## నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే పెరుగుతున్న ప్రమాదాలు

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**జనం వెలుగు, నిజామాబాద్, జనవరి 31:** నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపును పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ శాఖ సౌజన్యంతో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో శు క్రవారం అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. వ్యక్తిగతంగా వారి కుటుంబాలతో పాటు సమాజానికి, ఇతరులకు కూడా తీరని నష్టం చేకూరుస్తున్నారని, ఎవరికివారు తమవంతు బాధ్యతగా భావిస్తూ ట్రాఫిక్ రూల్స్ ను విధిగా పాటించినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని హితవు పలికారు. ముఖ్యంగా యువకులు, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనల గురించి ఏమాత్రం పట్టింపులేనితనం



ప్రదర్శిస్తున్నారని, ఇష్టారీతిన వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులై నిండు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాల వల్ల ఎదుటివారికి కూడా తీరని నష్టం వాటిల్లుతోందని అన్నారు. మనపై కుటుంబం ఆధారపడి ఉందనే విషయాన్ని గుర్తుంచుకుని, తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేకుంటే కుటుంబం మొత్తం చిన్నాభిన్నం అయ్యే పరిస్థితి నెలకొంటుందని అన్నారు. కుటుంబ సభ్యులందరూ విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా ప్రతి ఉద్యోగి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ చలానాలు విధించినా, ఎన్ని చట్టాలు వచ్చినా, ప్రభుత్వ యంత్రాంగం ఎంతటి కఠిన చర్యలు చేపట్టినా కూడా, ప్రజల ఆలోచనా విధానాల్లో మార్పు రానంతవరకు రోడ్డు ప్రమాదాల పరిస్థితిలో మార్పు రాదని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం అనర్ధదాయకమని జాగ్రత్తలు సూచించారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ప్రజల్లో అవగాహనను పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ దిశగా ప్రభుత్వం కూడా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను జనవరి 01 నుండి 31 వరకు నెల రోజుల పాటు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు.

అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటు బెల్టు ధరించకపోవడం, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్ టేక్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటోలలో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, రాంగ్ సైడ్ వెళ్లడం, సిగ్నల్స్ జంప్ చేయడం తదితర కారణాల వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ప్రమాదాల సంఖ్యా పెరిగేందుకు కారణమవుతోందని అన్నారు. అతివేగాన్ని మానుకోవాలని, రోడ్డు భద్రతా నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో అప్రమత్తతో వాహనాలు నడపాలని హితవు పలికారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వరరావు, ట్రాఫిక్ ఏ.సీ.పీ నారాయణలు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా నెల రోజుల పాటు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలకు దారితీసే పరిస్థుతుల గురించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సదస్సులో ఎం.వీ.ఐ కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,ఉమ మహేశ్వర్,వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజా యుద్ధ నౌక గద్దర్ కు ఘన నివాళులు

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

**జనం వెలుగు,** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యావత్తు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన విప్లవ కవి, గాయకుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి సందర్భంగా యాదమ్మ నగర్, ఖనిజిగూడ డైరీ ఫారం రోడ్ వద్ద ఉన్న గద్దర్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ, నన్ను కన్నా తల్లులు అంటూ ఎన్నెన్నో గీతలను ఆలపించారాని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యువత, తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన విప్లవ కవి, గాయకుడు, ఆ మహనీయుని పోరాటం, త్యాగం మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో దయానంద్, జానకి రెడ్డి, గగన్ కుమార్, శివకుమార్ నేత, జగన్ యాదవ్, భాస్కర్, నరసింహ చారి, పుట్నాల కృష్ణ, రవి గౌడ్, శ్రీధర్ పాల్గొన్నారు.



# లాభాల దిగుబడి కోసం ఆయిల్ ఫాం సాగు చేయండి

**జనం వెలుగు, బాల్కొండ:–** ప్రస్తుతం వాతావరణ పరిస్థితులను బట్టి తమ తమ వ్యవసాయ భూములలో ఆయిల్ పామ్ సాగు చేయాలని డివిజనల్ ఉద్యాన అధికారి రుద్రవి నాయక్ కోరాడు. బాల్కొండ మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో శు క్రవారం ఆయిల్ ఫాం సాగుపై రైతులకు శిక్షణ సదస్సును ఆయన నిర్వహించాడు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి డివిజన్ ఉద్యాన వన అధికారి రుద్రవినాయక్ మాట్లాడాడు. పంట మంచి దిగుబడి సాధించి అధిక లాభాలు పొందాలంటే రైతులు తప్పకుండా పంట నిర్వాహణలో పలు జాగ్రత్తలు తీసుకోవా లని ఆయన తెలిపాడు. ఉద్యాన వన శాఖ, ప్రీ యూనిక్ ఆయిల్ కంపెనీ వారు సంయుక్తంగా ఆయిల్ ఫామ్ వేసుకున్నా రైతులకి పంట నిర్వాహణపైన శిక్షణను ఇవ్వడం జరిగిందని ఆయన అన్నాడు. ఆయిల్ ఫామ్ తోట వేసుకున్నా రైతులు అధిక లాభాలు పొందాలంటే తప్పకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించాడు. అందులో ప్రధానంగా ప్రతి మూడు నెలలకొకసారి సిఫార్సు చేసిన మోతాదులో మొక్కలకు ఎరువులు వేయాలని, అలాగే అంతర పంట వేసుకున్నా రైతులు ముఖ్యంగా ఆయిల్ ఫామ్ మొక్క మొదల వరకు దున్నాకూడదు అని అలా చేయడం వల్ల మొక్క యొక్క వేరు వ్యవస్థ దెబ్బతిని దీర్ఘ కాలంలో పంట దిగుబడి మీద నష్టం చూపి స్తుందని ఆయన తెలిపాడు. అంతర పంట వేసుకుంటున్న రైతులు మొక్క అడుగు భాగాన ఆకులు తీసివేస్తున్నారని అలా చేయడం సరికాదని ఆయన అన్నాడు. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకోని వేడి నుండి మొక్కలను కాపాడుకోవడానికి రైతులు ఫిబ్రవరి రెండో వారం నుండి తొలకరి జల్లు వచ్చేవరకు క్రమం తప్పకుండా మొక్క వేరు వ్యవస్థ దగ్గర తడి ఉండేలా నీరు అందించాలని ఆయన తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ కంపెనీ క్లస్టర్ ప్రతినిధి తరుణ్, కోరమాండల్ కంపెనీ అగ్రో నామిస్టు పాపి రెడ్డి, వంశీ, మెరాజ్ రైతులు గడ్డం రాజేందర్, గడ్డం గంగారెడ్డి, గుండెటి గంగారెడ్డి, సరికెల గంగారాం, గంగన్న తదితరులు పాల్గొన్నారు.




# గోల్డ్ మెడల్ సాదించిన రాఘవి

**జనం వెలుగు, బాల్కొండ:–** తెలంగాణ స్టేట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఒద్ది రాఘవి గోల్డ్ మెడల్ సాధించింది. జనవరి 27 న హైదరాబాదులో తెలంగాణ స్టేట్ కిక్ బాక్సింగ్ ఛాంపి యన్ షిప్ నిర్వహించగా అందులో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాల నుండి కిక్ బాక్సింగ్ ప్లేయర్స్ రావడం జరిగింది. నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామా నికి చెందిన ఒద్ది రాఘవి తెలంగాణ స్టేట్ కిక్ బాక్సింగ్ లో గోల్డ్ మెడల్ సాధించింది. ఒద్ది రాఘవికి ప్రత్యేక శిక్షణ ఇప్పించిన వాళ్ల నాన్న ఒద్ది రఘువీర్ కు, పిటి శ్రీనివాస్ కు చిట్టా పూర్ గ్రామ ప్రజలు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.



# అచేతనంలో గల అవ్వా నీకు దిక్కు ఎవరే

**జనం వెలుగు, బాల్కొండ:–** నియోజకవర్గ కేంద్రమైన బాల్కొండలో గత కొన్నాళ్లుగా అచేతనంగా పడి ఉంటున్న అవ్వా నిను పట్టించుకునే నాథుడే లేడాయే. బాల్కొండలోని పాత బస్టాండ్ సమీపంలో సూరజ్ సేటుకు సంబందించిన పాత దర్మశాల విడిభూమిలో మతి స్థిమితం లేని అనాధ మహిళ జీవచ్ఛవంలా పడి ఉన్న దారిన పోయే వారు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. సుమారు 50/60 సంవత్సరాలు కలిగిన ఆ మహిళ గతంలో బాల్కొండలో తిరుగుతు పొట్ట కూటి కోసం బిక్షాటన చేస్తుండేది. ఒక వారం రోజుల నుండి అచేతనంగా పడి ఉండగా ఆ దారిన పోయే అధికారులు గాని,ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోలేక పోగా మానవత్వమా నీ చిరునామా ఎక్కడా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అచేతన స్థితిలో పడి ఉన్న అవ్వ లేవ లేని స్థితిలో ఉంది. స్థానికులు ఇట్టి సమాచారాన్న ఈ నెల 29 న ఆమె స్థితి గతులు పరిశీలించి 108 అంబులెన్స్ ద్వారా చికిత్స అందించేందుకు108 పోన్ చేయగా ఆమె బూతు మాటలు తిట్టడంతో గుమిగూడిన జనాలు ఆమె పళ్ళతో కోరుకుతుందని ఆమె వద్దకు వెళ్ళ వద్దని చెప్పారు. పైగా ఆమెకు సంబంధించిన తోబుట్టువులు బాల్కొండలోనే ఉన్నారని సమాచారం. ఆమెకు మతి స్థిమితంగా లేకపోగా ఆమె ఒంటరి కావలసిన పరిస్థితి దాపురించింది. ప్రభుత్వ అధికారులు గాని ఎవరైనా దాయాదులు స్పందించి ఆమెను కాపాడి మానవత్వాన్ని చాటుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

